## నెల నెలా మార్కెట్లో 'రచన' కొనుక్కుంటున్న రచనాభిమానులకు ముఖ్య గమనిక!

# మార్చ్ నుండి 'రచన' మార్కెట్లో లభ్యం కాదు!

ఆంధ్రప్రదేశ్ మొత్తానికీ మార్కెటింగ్ బాధ్యతలను అప్పగించిన సంస్థ వ్యాపారం లాభసాటిగా లేదని తమ కార్యకలాపాలను మూసివేయడం జరిగింది. ఇలాంటి సంస్థలను మార్చాల్సి వచ్చినప్పుడల్లా విపరీతమైన ఆర్థిక ఇబ్బందులకు లోనుగావాల్సి వస్తోంది. అదీగాక మరో నమ్మకమైన సంస్థ కనుచూపు మేరలో కానరావడం లేదు. ఆ కారణంగానే తప్పనిసరై ఈ నిర్ణయం!

✪ ✪ ✪

ఇక ముందు 'రచన' కాపీలు
ఆంధ్రప్రదేశ్ ; బెంగుళూరు మరియు కోయంబత్తూరు
రైల్వే స్టేషన్‌లలోని హిగిన్‌బాథమ్స్ స్టాల్స్‌లో మాత్రమే లభిస్తాయి!

✪ ✪ ✪

మీ ఊళ్లో నమ్మకమైన స్థానిక ఏజెంట్లు ఎవరన్నా
'రచన' అమ్మకాల పట్ల ఉత్సాహం చూపితే వారి వివరాలు తెలియజేయగలరు.

✪ ✪ ✪

**హైదరాబాదులో**

**నవోదయా బుక్ హౌస్ (ఫోన్ : 24652387)**

(ఆర్యసమాజ్ మందిర్ ఎదురు గల్లీ : కాచిగూడ చౌరాస్తా)లో మాత్రమే

**'రచన' కాపీలు దొరుకుతాయి!**

**తరణోపాయం :**

**నెల నెలా మార్కెట్లో 'రచన' కొనుక్కుంటున్న రచనాభిమానులు**

**చందాదారులుగా చేరడమే!**

అందరి సహకారం కోరుకుంటున్నాము!

సంపుటి : 13
సంచిక : 11
ఫిబ్రవరి : 2014

# రచన
ఇంటింటిపత్రిక

255

పేజీలు : 100
వెల : ` 30/-

ముఖచిత్రం : కథానాయకుడు : ఏకలవ్యుడు :: చిత్రకారుడు : బాపు (1957 : 1962 : 2008)

చిరునామా : 1-9-286/2/P; "యద్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర);
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*

సంపాదకీయం..... 5

ప్రత్యేక రచన :: రంగుటద్దాలు
- డా॥ అక్కినేని నాగేశ్వరరావు 20

## కథలు

కథాపీఠం కథ ...
తప్పెవరిది - శశి సారది 24
అనగనగా ఒక మంచి కథ ...
ఏకలవ్యుడు
- ముళ్లపూడి వెంకటరమణ 31
మారుతున్న కుటుంబ సంబంధాల కథల పోటీలో...
బహుమతి పొందిన కథ...
నవ్వు - నవ్వించు - తటవర్తి నాగేశ్వరి 46
హెల్ప్! హెల్ప్!! ఎ.జి.కృష్ణమూర్తి 50
కథాపీఠం కథ ...
వసుధైక కుటుంబం
- ఓట్ర ప్రకాష్‌రావు 62
కథాపీఠం కథ ...
పేరాశ - 'వియోగి' 71
కథాపీఠం కథ ...
చివరి అంచున
- భమిడిపాటి గౌరీశంకర్ 77

## సీరియల్ రచనలు

చిలకా...ఎగిరిపో!
- వసుంధర 12
సరిగంగ స్నానాలు - భాగవతుల రామారావు 85
ఆకాశవాణిలో నా అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 90
అమెరి'కాకమ్మ'కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 95

## శీర్షికలు

ఉత్తర రచన 6
పజిలింగ్ పజిల్ - 255
నిర్వహణ : 'విరించి' 8
కిరణ్‌ప్రభ కవిత - కరుణాకర్ రేఖాచిత్రం 11
అమృతవర్షిణి - డా॥ కె.వి.రమణ 19
సాహితీ వైద్యం - వసుంధర 56

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

**వచ్చే సంచికలో రచయితలు**
**పోడూరి శ్రీనివాసరావు : ఊటుకూరి విజ్ఞానేశ్వర కుమార్ తదితరులు**

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika. All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**'రచన' కార్యాలయం**

**చిరునామా**
1-9-286/2/పి : విద్యానగర్
(రాంనగర్ గుండు దగ్గిర)
హైదరాబాద్ -500 044
ఫోన్ : 040 - 2707 1500

✪ ✪ ✪

*సంపాదకుడు*
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**

*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***

శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారు మహోన్నతమైన పాత్రలు ఎన్నో పోషించి ఔననిపించుకున్నారన్నది సర్వవిదితం. అయితే ముళ్లపూడివారిని అనుకరిస్తూ చెప్పాలంటే 'బాటసారి' మరికొంచెం ఎక్కువ మహోన్నతమైనదన్నది అస్మదీయుడి అభిప్రాయం!

అలనాడెప్పుడో శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారి జీవిత చరిత్రను శ్రీ ముళ్లపూడి వెంకటరమణగారు



రమణీయంగా అక్షరీకరించారు.

ఆ ఇద్దరినీ ఈ సంచికలో గుండె బరువుతో 'తలుచుకోవాల్సిరావడం కేవలం కాకతాళీయం!

స్వవిషయానికి వస్తే శ్రీ అక్కినేని నాగేశ్వరరావు గారు 'రచన'కు జీవిత చందాదారులు. వారిని చందాదారులుగా చేర్పించినది వారి కుటుంబ



(ఆంధ్ర సచిత్ర వారపత్రిక : 1962)

మిత్రులు, రచనాభిమాని అయిన శ్రీమతి ఎ. అన్నపూర్ణగారు.

కారణమంటూ ప్రత్యేకంగా ఏదీ లేకపోయినా ఈ విషయం ఇన్నేళ్లుగా బహిర్గతం కాకుండా ఉండిపోయింది.

ఈనాడు 'రచన' మరో ప్రముఖ చందాదారుని పోగొట్టుకున్నది.

శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారి దివ్యస్మృతికి ఇష్టంగా ఈ సంచికను అంకితం చేస్తూ....

**255**

Sub Code: 8008 Upto: 333
NAGESWARA RAO A
Plot No.255, Road No 18,
Banjara Hills
HYDERABAD -- 500 034

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# ఉత్తరం రచన



'విరించి'గారి ఆధ్వర్యంలో వచ్చిన కొత్త పజిల్ చూశాను. ఎక్కడో మారుమూల పదాల్తో పాఠకుల్ని ఇబ్బంది పెట్టే ఫక్కీ కాకుండా, ఆధారాల్లో కొంచెం తికమక, కొంచెం చమత్కారం ఉండేలా ఇవ్వడం నాకు ఇష్టమైన పద్ధతి. నేను అలాగే ఇస్తాను. 'విరించి'గారు గూడా అలాగే ఇవ్వడం నాకు ఆనందం కలిగించింది. వారికి నా అభినందనలు.

ఈ నెల పజిల్ గురించి నేను గమనించిన ఒకటి రెండు విషయాలు ప్రస్తావించాలనుకుంటున్నాను. 11 అడ్డం వాసన, చందనం అని ఇచ్చారు. ఆ రెండు అర్థాలూ ఒకే పదానివి కావు. గంధం అంటె వాసన. గందం (ఒత్తు లేకుండా) అంటే చందనం. అలాగే 28 నిలువు 'కథ'. 33 అడ్డం 'ధమని'. ఒకటి 'థ'. మరొకటి 'ధ'. ఇవి చిన్నవిషయాలే అయినా, గణింప దగ్గవి.

*– నిశాపతి (హైదరాబాదు)*

బాపుగారి ముఖచిత్రంతో, స్వల్పంగా పెంచిన ధరతో, డిసెంబరు 2013 (సంచిక నెం. 253) మా చేతులనలరించింది.

చక్కటి శీర్షికలతో, మరింత చక్కని కథలతో, నిండైన బొమ్మలతో, పసందైన కార్టూన్‌లతో, చక్కటి సాహితీ విలువలతో, అసభ్యానికి తావివ్వకుండా, అశ్లీలతకు చోటివ్వకుండా గత ఇరవై రెండేళ్లుగా మీరు చేస్తున్న సాహిత్యసేవ మెచ్చుకోదగ్గది.

గత ఐదు సంవత్సరాలుగా (అనేక కష్టనష్టాల కోర్చి) పుస్తకం ధర పెంచకుండా (మరెన్నో విషయాల్లో ధరవరలు పెరిగినప్పటికీ) సాహితీ మిత్రులకు 'రచన' నందివ్వడం మాకందరికీ ఎంతగానో నచ్చిన విషయం.

స్వల్పంగా ఐదు రూపాయలు పెంచినప్పటికీ బాధపడే 'రచన' పాఠకుడుంటాడని నేననుకోను. అందువల్ల పుస్తకం ధరను పెంచామన్న ఆలోచన, మీ మస్తిష్కంలోంచి తొలగించవచ్చు.

కరుణాకర్‌గారి బొమ్మలు, అక్కడక్క కథలకు కనిపిస్తుంటే, ఆయన మనకిక కనిపించరన్న ఆలోచనే బుర్రలోకి రావడం లేదు. ఆయనింకా జీవించే ఉన్నట్లు, ఆయన చిత్రించిన చిత్రాలు మన మధ్యలోనే నడయాడుతున్నట్లు ఆనందంగా ఉంది.

7వ పేజీలోని 'కిరణ్‌ప్రభ' చిటారుకొమ్మ చిరునామా – 'స్నేహహస్తం' విలువెంతో తెలుపుతోంది–కరుణాకర్‌గారి రేఖా చిత్రంతో.

కథలన్నీ వేటికవే పోటీ పడుతూ మాకు సాహితీ విందును షడ్రసోపేతంగా అందించాయి. ముఖ్యంగా – *'నలుపూ తెలుపు'; 'అందరూ బాగుండాలి కదా!'; 'ద్వారం'* కథలు చాలా చాలా బాగున్నాయి. *'అర్థరాత్రి అలజడి'* హాస్యం వెదజల్లింది. *'ఆదదరి'* కథ చాలా రసవత్తరంగా ఉంది.

భాగవతుల రామారావుగారి *'సరిగంగ స్నానాలు'* సరదాగా సాగుతోంది. ఎన్నాళ్లగానో మమ్మల్ని తన పజిలింగ్ పజిల్‌తో అలరించిన శ్రీ సుధామగారు కొన్నాళ్ల పాటు విరామం కల్పిస్తారనే మాట కాస్త నిరుత్సాహపరిచింది. కానీ, సంపాదకులు పత్రిక విలువలేమాత్రం తగ్గకుండా సరయిన ప్రత్యామ్నాయాన్ని మాకు చూపిస్తారని ప్రగాఢంగా నమ్ముతున్నాము.

పెరిగిన ధరకు దీటుగా, మరింత రసరంజకంగా, పాఠకుల మానసికోల్లాసానికి మరింత మాధుర్యాన్ని రాబోయే సంచికలుంటాయని ఆశిస్తూ...

*– పోడూరి శ్రీనివాసరావు (హైదరాబాదు)*

---

**నెల నెలా రెండు కథలకు, చెరో అర్థ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!**

*శ్రీ జనార్దన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. 'వెన్నముద్దలు' రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. 'గుడి' (నవల), 'నాకు నేను రాసుకున్న ప్రేమలేఖ' (విలక్షణ రచన), కవిగానే కన్నుమూస్తా (కవితలు) – నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. 'గుడి' నవల ఆధారంగా మంచి అభిరుచితో 'దేవస్థానం' చిత్రాన్ని స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. దాన్ని చూసిన ఓ మిత్రుడు 'సినిమా అంటూ తీస్తే ఇలాంటి సినిమానే తీయాలి' అన్నాడు. అదీ ఆ సినిమా స్థాయి!*

*ఆయన ప్రతీ నెలా 'రచన'లో ప్రచురింపబడే కథల (అనువాద కథలు; కథాపీఠం కథలు మినహాయించి)లో రెండింటికి చెరో అర్థ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు. జనవరి, 2014 'రచన'లో ప్రచురింపబడిన* **– 'లచ్చమ్మ జడ' : దీపిక ఉప్పలూరి : 'షార్ట్‌కట్ శివ' : ఎ.జి.కృష్ణమూర్తి** *- కథలను ఈ బహుమతికి అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. బహుమతి పొందిన కథకులకు అభినందనలు!*

*బహుమతి ప్రదాత అందజేసిన చెక్కులను కథారచయితలకు పంపడం జరిగింది.*

*– సంపాదకుడు*

# రచనాభిమానులైన చందాదారులు తరచూ అడిగే ప్రశ్న...

# "మా చందా కాలపరిమితి ఎప్పుడు పూర్తవుతుంది.... ???"

**మీ చందా కాలపరిమితి పూర్తయిందని/పూర్తవుతోందని తెలుసుకోవడానికి సులువైన మార్గం:**

ప్రతీ నెలా మీరందుకునే 'రచన' సంచిక కవరు మీది మీ చిరునామా పైన మీ చందా సంఖ్యతో బాటుగా చందా పూర్తయ్యే/పూర్తయిన సంచిక సంఖ్య ఉంటుంది. ఈ సంఖ్యను మీరందుకున్న సంచిక సంఖ్యతో సరిచూసుకుంటే మీ చందా కాలపరిమితి ఏ సంచిక వరకూ ఉన్నదో / ఏ సంచికతో పూర్తయిందో తెలుస్తుంది. దాని ప్రకారం మీ చందా కాలపరిమితిని తగు విధంగా పొడిగించుకోవడానికి వీలవుతుంది.

**ఎందుకిలా... ?**

ఎప్పటికప్పుడు చందాదారులకి రిమైండర్లు పంపాలంటే శ్రమ, టైము సంగతి అటుంచితే పోస్టేజికి మాత్రమే కొన్ని వందల... వందల రూపాయలు వెచ్చించాల్సి వస్తుంది. అంత ఖర్చును 'రచన' భరించడం కష్టమన్నది రచనాభిమానులకు విదితమే కదా!... అందుకే ఈ ఏర్పాటు చేయడం జరిగింది. చాలామంది ఈ పద్ధతికి అలవాటు పడినా ఇంకా చాలామంది అలవాటు పడాల్సిన అగత్యముంది.

**'రచన'ను బహుమతిగా పొందుతున్న చందాదారులు :**

ఎందరో రచనాభిమానులు తమ బంధువులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు 'రచనను బహుమతిగా పంపమని చందా కడుతున్న విషయం అందరికీ విదితమే! వారు కట్టిన చందా కాలపరిమితి ముగిసిన మీదట 'రచన' అందుకుంటున్న వారు తమంత తామే చందా కాలపరిమితిని పొడిగించుకోవడం ధర్మం కదా!... కాబట్టి మళ్లీ మొదట కట్టిన వారే పొడిగింపు చందా కూడా కట్టాలనుకోకుండా ఆలోచించి తగు నిర్ణయం తీసుకోగలరు!

బకాయిదారులైన చందాదారులు :

**చందా కాలపరిమితి ముగిసిన చందాదారులు – కారణాలు ఏవైనాగానీ – పొడిగింపుకు అనుకూలురు కాకపోతే కనీసం ఆ విషయం మాకు తెలియజేస్తే ఇక మీదట వారికి పత్రిక పంపడం నిలుపు చేస్తాము.**

చెక్కులు/డి.డి.లు/ఎం.ఒ.లు పంపే చందాదారులకు సూచనలు :

– చెక్కుల మీద కేవలం **M/s. RACHANA** అని మాత్రమే రాయాలి. ముందుగానీ, తర్వతగానీ ఏవిధమైన విశేషణాలూ (**the Editor ; payable at Hyderabad ; Telugu monthly etc., etc.,**) రాయకూడదు. అలా రాసిన చెక్కులను బ్యాంకు అంగీకరించదు.

- **Payable at Hyderabad** అన్నది డి.డి.లకు మాత్రమే వర్తిస్తుందని గమనించగలరు.

– ఎం.ఒ.లలో అవి పంపేవారి వివరాలేమీ స్పష్టంగా పోస్టల్ వారు రాయరు. అంచేత ఎం.ఒ.లు పంపేవారు విధిగా పూర్తి వివరాలతో ఉత్తరం కూడా రాయాలి.

**జనవరి, 2014 సంచిక వరకూ చందా కాలపరిమితి పూర్తయిన వారందరికీ ఆ వివరాలు తెలుపుతూ, ఎంత సొమ్ము పంపడం సమంజసమో సూచిస్తూ ఉత్తరాలు రాయడం జరిగింది. ఖర్చు తడిపి మోపెడయింది. అది వేరే సంగతి!**

**విదేశీ చందాదారులకు ఇలా రాయాలంటే ఖర్చు తడిపి 'మోపెడు'తో సరిపెట్టుకోదు - 'విమాన' మంతవుతుంది. ఆ కారణంగా వారంతా తమ ఇ-మెయిల్ 'ఐడి'లు తెలియజేస్తే బకాయి వివరాలు తెలియజేయగలమని మనవి.**

ఈ విషయమై చందాదారులందరూ పెద్ద మనసు చేసుకుని తక్షణం స్పందించి, సహకరించగలరని ఆశిస్తూ...

– సంపాదకుడు




# సీరియల్ నవల

*(గత సంచిక తరువాయి)*

**– 4 –**

**కా**లేజి పార్కులో ఓ బెంచి మీద కూర్చున్నారు ఇద్దరమ్మాయిలు.

"అర్జంటుగా ఏదో చెప్పాలన్నావ్?" – ప్రశ్నార్థకంగా చూసింది మణిక.

"చిన్న రిక్వెస్ట్. నా బాయ్‌ఫ్రెండ్‌కి లైనేయాలి" అంది చిలక.

మణిక ఉలిక్కిపడి, "ఏమన్నావ్?" అంది.

"అంటే మళ్లీ చెప్పాలా?" అంది చిలక.

మణిక ఆమెని పరిశీలనగా చూస్తే – ఆ చూపులే మళ్లీ చెప్పాయి – తన బాయ్‌ఫ్రెండ్‌కి లైనేయమని.

'ఏమిటి చిలక ఉద్దేశ్యం? ఆమె ఆడుగుతున్నది నిజమా, వ్యంగ్యమా, ప్రతీకారమా?' అని ఆలోచనలో పడింది మణిక.

ఆమె అనుమానానిక్కారణం తెలియాలంటే నాలుగేళ్లు వెనక్కెళ్లాలి.

చిలక, మణిక ఒకే కాలేజిలో క్లాస్‌మేట్స్. ఇద్దరి సబ్జక్టూ ఎమ్మే లిటరేచర్. ఇద్దరూ ఫైనలియర్. ఇద్దరిదీ ఒకే వయసు, ఒకే సొగసు, ఒకే అందం. ఐతే మణిక తండ్రి కోటీశ్వరుడు. చిలక తండ్రి ఉత్త ఈశ్వరుడు. ఐనా ఆ అమ్మాయిలిద్దరికీ నాలుగేళ్లుగా ప్రాణస్నేహం. శత్రుత్వంలోంచి పుట్టడం వల్లనేమో ఆ స్నేహం నానాటికీ బలపడుతోంది. శత్రుత్వం ఎలాగంటే....

బియ్యేలో ఒకే క్లాసులో చేరేదాకా వాళ్ళొకరికొకరు తెలియరు. పరిచయమయ్యాక ఒకరినొకరు ఎగాదిగా చూసుకున్నారు. తేడాలు కొట్టొచ్చినట్లున్నాయేమో – ఆ తర్వాత నుంచి ఓరచూపులకే పరిమితమయ్యారు. క్లాస్‌మేట్సే ఐనా ఒకరినొకరు పలకరించుకున్న సందర్భాలు కూడా అరుదు.

మణిక క్లాసుకి 'రాజు వెడలె రవి తేజములలరగ' అన్నట్లు ఆర్భాటంగా వచ్చేది. ధరించే అల్ట్రా మోడర్న్ దుస్తులతో అందరి దృష్టినీ తన మీదకు మళ్లించుకునేది.

ఆమె చుట్టూ చేరే వందిమాగధుల్లో – అబ్బాయిలూ, అమ్మాయిలే కాదు, యూత్ గురువులూ, యూత్‌లా ఫీలయ్యే అంకుల్ గురువులూ కూడా ఉన్నారు.

చిలక క్లాసుకి – 'సిగ్గొచ్చి నవ్వింది సిలక నా ఎంకి' అన్నట్లు వచ్చేది. ఆమె కట్టే సీదాసాదా దుస్తులు చూపరుల కామెపై సానుభూతి పుట్టించేవి. యాభైమందున్న క్లాసులో ముభావంతో ఒంటరి పక్షిలా ఉండేదామె. చదువు తప్ప ఇంకేం పట్టించుకోకపోవడం తప్పే కాదు – కానీ మణికని కూడా పట్టించుకునేది కాదు.

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*



సాయంకాలం నాకు ఖాళీ అని తెలిసి సినిమాకి పోదాంపదమంటూ వచ్చారు మిత్రులిద్దరు. ఐదు న్నర కావస్తోంది. బయల్దేరదాం అన్నారు. ముఖం కడుక్కుని బట్టలు మార్చుకువచ్చాను. వాళ్ళు కూడా టాయిలెట్ అయ్యారు. వాళ్ళిద్దరూ అన్నదమ్ములే అయినా చాలా చనువుగా కలిసి తిరుగుతారు. సిగరెట్లు కాలుస్తాడు తమ్ముడు అన్న ఎదుటే.

"ఉండండి. పాపిడి సరిగ్గా కుదిరిచావలేదు" అంటూ హాల్లోకి వెళ్ళాడు తమ్ముడు.

మేం కుర్చీలో కూలబడ్డాం. తెలుగు సినిమా దుస్థితి గురించి, దాన్ని మరమ్మతు చేయడానికి అవ సరమైన పరిస్థితులను గురించి ప్రాబ్లెంస్‌కి సొల్యూషన్స్ గురించి శేఖరు యిస్తున్నాడు అన్నగారు. అంతకుముందే కొంత అయిందిలెండి. అతను చాలా సీరియస్‌గా చెప్తాడు — "అర్జంటుగా సిక్స్‌మంత్సులో యిండస్ట్రీ ఛేంజి" అయిపోవాలని. నేమో, అతని తమ్ముడూ అంతా సీరియస్‌గానిని చివర్లో తరాలుగ వచ్చేస్తాం. "బ్రదర్! నువ్వను కున్నంత అర్జంటుగా ఫిలిం యిండస్ట్రీయేకాదు, పెన రట్నుని కూడా తిరగెయ్యడం కష్టం" అంటాడు తమ్ముడు. ఇది మామూలే.

నేను శేఖరు వినడంలేదు ఆవేళ. విన్నా నిజంగా నాకది వినబడ్డంలేదు. పరధ్యాన్నంలాంటిది వచ్చింది. ఎదురుగుండా, స్తంభంపక్కన ఒక బిస్కట్ రవ్వతో తిప్పలు పడుతోంది ఒక చీమ. పరిమాణంలో తన కన్నా పెద్దదే అయినా ఉపాయంగా తోసుకునీ, లాక్కునీ తీసుకుపోతోంది. వరండా చివరికి వెళ్ళింది మెల్లిగా. అంతలో గాలిపిచి అంచుమీదనుంచి రెండూ కలిసి ఒక్కసారిగా కింద తోట మట్టిలో పడ్డాయి. ఒక్క నిముషం తర్వాత చీమ మళ్ళీ వచ్చింది. ఇది ఆ చీమేనని ధైర్యంగా చెప్పడానికి తగినంత ముఖ పరిచయంలేదుగానీ — అది తిన్నగా యిందాకటి చోటుకే తెలిసినట్లు వెళ్ళి యింకో తునకను పట్టుకుని లాగడంచూసి అదే అనుకున్నాను. తోటివాళ్ళ కోసం మోసుకెళ్తోంది కాబోలు. లేదా, దొరకని రోజులకోసం వెనకేసుకొంటోందేమో !....

నేను ఆ ఊసే అనకపోడం గమనించాడు కాబోలునా మిత్రుడు శేఖరు అపుచేశాడు.

"చీమల్ని చూస్తున్నావా? ఇదెప్పట్నించి?" అన్నాడు.

నేనేం మాట్లాడలేదు—ఏమనాలో తోచక.

"ఎంత ఆశో! పూ తోసుకుపోతోంది" అంటూ "ఏరా నీ పాపిడి యింకా కుదరలేదా, తెలుగు సినిమాకి సొల్యూషను లాగా" అని ఒక కేక వేశాడు హాలులోకి.

"తెలుగు సినిమా సొల్యూషను సంగతి నాకు తెలియదు కాని, నాకు పాపిడ కుదిరింది లేవోయ్" అంటూ వచ్చేశాడు అతని తమ్ముడు.

"చీమలకి ఆశ చాలా ఎక్కువ అంటున్నాడు మీ అన్నయ్య" అన్నాను నేను తలెత్తకుండానే.

"ఆశేముంటుంది నా తలకాయ. ఇంకో పనేదన్నా ఉంటేగదా వాటికి. అవేం మినిస్ట్రీలు పెట్టాలా? పడగొట్టాలా? సినిమా తియ్యాలా? ఆర్టిస్టుల కోసం పడిగాపులు పడాలా! ఎంత సేపూ దొరికిందంతా పోగేసుకు తోసుకుపోడం, పుట్టలగోడవునులో పడెయ్యడం. ఎన్ని లక్షల చీమలు బతకాలో..ఆశేమిటి నా తలకాయ" అన్నాడతను.

"కాపోడవేమిటి? చాలా దురాశ" అన్నాడు అన్న పంతంగా. అతని మాటల్లో అతనికే విశ్వాసం ఉన్నట్లు తోచలేదు.

అయినా నా కాశ్చర్యం వేసింది.

ఆ చీమ పొట్టకూటికి దొరికింది తీసుకువెళ్తోంది ఎన్ని లక్షల చీమలు తింటాయో మనకి తెలీదు.

మొత్తంమీద సహజమైన, ప్రకృతిసిద్ధమైన అకోరిక నా మిత్రులలో ఒకరికి సహజమైన ఆశగాకనబడింది. రెండో వారికి మాత్రం దురాశగా,క్షమింపరాని కోరికగా కనబడింది. ఇద్దరూ అన్నదమ్ములే! కలిసి మెలిసి తిరిగిన వారే!

ఏది సత్యం? ఏ దసత్యం? వాళ్ళకి

అక్కినేని నాగేశ్వర

కనబడ్డ సత్యం వాళ్ళ కళ్లకి తగిలించుకున్న రంగు టద్దాలనుబట్టి ఉంటుందా ? రంగుటద్దాలు చూపించేవన్నీ సత్యాలేనా ? కొన్ని సత్యాలుఅయి, కొన్నిఅసత్యాలు కావడానికి వీలుందా? కోరికలు,ఆశల్లా ఆశలు దురాశల్లా కనబడతాయా ? వాటిని అలా చూపించే భూతద్దాలు ఉంటాయా ? అప్పుడు ఆ తప్పు, భూతద్దాలదా లేక, తెలియకో, తెలిసో అవి పెట్టుకున్న వాళ్ళదా ? ఇంకొకళ్ళ కళ్ళకి తప్పుగా కనిపించే పని తనకి ఒప్పుగా కనుపించినపుడు ఇవతలి వాడు ఏం చెయ్యాలి ? ఈ నిర్ణయం చేసేది ఎవరు ? ఆత్మవిశ్వాసానికీ అహంకారానికీ మధ్య గోడ ఏది? ఎలాగ ? ఆశకీ, దురాశకీ సరిహద్దులు నిర్ణయించడం ఎలా ? అవి ఎక్కడ ఉంటాయి ? ఈ ప్రశ్నలతో నా బుర్ర గంద్రగోళం అయిపోయింది. హోరుగాలిలో కిటికీ తలుపులు తెరిస్తే గదిలో కాయితాలూ, దుమ్మూ ఎగిరినట్లు, మనస్సులో నాకు తెలీకుండా అంటి పెట్టుకున్న యీ ప్రశ్నలు ఒక్కసారిగా చెలరేగాయి.

*   *   *

పిక్చరు చూస్తున్నంత సేపూ యిదే ఆలోచన. అందులో కథ కూడా అందుకు తగినట్టేఉంది. హీరోకి ఏవో గొప్ప ఆశయాలు ఉంటాయి. అవి సాధించాలని ఆశతో కృషి చేస్తూ ఉంటాడు. కానీ చివరికి ఆ వెర్రివాడే అనుకున్న పని సాధించి బాగుపడతాడు. తమాషా ఏమిటంటే వాడివల్ల, అంత వరకూ వాడిని హేళన చేసిన వాళ్ళు కూడా కొన్నిపాఠాలు నేర్చుకుని బాగుపడుతారు.

*   *

ఇలాంటిది నా జీవితంలో నేమస్వయంగా చూశాను. అది సినిమా కథ అంత విషయం కాకపోవచ్చు. నేనునాటకాల్లో వేషాలువేస్తూ ఉండేవాడిని అవుడు. ఓ కుర్రాడు మా పొరుగునే ఉండేవాడు.అతనికీపాటలన్నా, నాటకాలన్నా పిచ్చి.కానీ పాటచేతకాదు. కంఠం తిరిగేదికాదు. తెల్లవారు గట్ల చలిలో కూర్చుని సాధికంచేస్తే, ఆ ఒణుకుకు గమకాలు తిరుగుతాయని చెప్పారట ఎవరో. అందుకని అతను ఆ శీతాకాలపు రోజుల్లో తెల్లవారుజామునే లేచి ఓ గోచీ పెట్టుకుని కూచుని గజగజ వణకుతూ పాట పాడేవాడు. అతనిపాట కాదుగానీ, అందువల్ల పక్కవాళ్ల నిద్దర్లు చెడేవి. కొన్నాళ్ళు తిట్టుకున్నారు తరువాత తిట్టేరు. కాని అతను పట్టు వదల్లేదు. మెల్లిగా ఒక దారికివచ్చి సాధించాడు. ఈ లోపల అతని పాట ధర్మమా అని తెల్లవారుగట్ల లేవడానికి ఇద్దకించేవాళ్ళు కూడా తప్పనిసరిగా లేవవలసివచ్చేది.ఎలాగా లేచాం గదా అని వాళ్ళ విద్యలో వాళ్ళు సాధకంచేసు కునే వారు. అప్పుడు కాకపోయినా తరవాత తరవాత అనిపించేది. ఒకడు ఆశపడినా, లేదాదురాశపడినా—వాడు లేపే అలజడివల్ల చెరువు నీటిలా కదలకుండాఉన్న తోటి వాళ్ళ జీవితాలలో కూడా చలనం కలుగుతుంది గదా అని.

అదే ముఖ్యం. జీవితం చెరువు నీటిలా అలా నిలిచి మురిగిపోకుండా ఉండాలంటే ప్రతీ జీవికీ ప్రాణవాయువునిండా ఆశ ఉండాలి. అదే మననిముందుకు నడిపేది. అది లేకపోతే జీవితంలో పసలేదు. అది యీనాటిదికాదు. సృష్టి ఆరంభమైననాటినుండీ ఉంది. మనలోనేకాదు. ప్రతి జీవిలోనూ ఉంది. ఆహారం సంపాదించాలన్న ఆశ, ఆపదలు తప్పించుకోవాలన్న ఆశ, ప్రాణం నిలబెట్టుకోవాలన్న ఆశ, ఇవి

(మిగతా భాగం పత్రికలో చదవండి)



రాము!

# ఆధునిక తెలుగు కథాసాహిత్యం - ముళ్లపూడిగారి తొలి ఆహ్లాదకర కథ!



## పాకలవ్వాడు

"పది" అంది వకీలుగారింటి గడియారం.

"కాదుస్మీ!" అంది పక్క వాటాలో మేష్టరుగారి గడియారం.

✪ ✪ ✪

ఆ రాత్రి పది గంటల వేళ ఈ విధంగా, పది అయిందని రైల్వే గడియారాలూ, కాలేదని రేడియా గడియారాలూ అభిప్రాయపడుతున్నాయి. పురోగమనం అంటే మరీ ఇదయ్యే చిల్లర గడియారాలు గంట క్రితమే పది కొట్టేసి, పన్నెండవడానికి సిద్ధంగా వున్నాయి.

షికారుకెళ్తానని చెప్పి రెండో ఆట సినిమా చూసి వచ్చిన పురుష పుంగవులు, కలత నిదురలో లేచి తలుపు తెరిచిన నెలతల నునులేత బుగ్గల పౌడరు పొరమీద తేలిగ్గా చిటిక వేసి,'ఏడున్నరకే పడుకున్నావేం, తలనొప్పిగా ఉందా' అని కుశలం అడుగుతూ బుకాయించి తమకు ఆకలి లేని వైనాన్ని వెల్లడించి, పునరుద్ఘాటించి హడావుడిగా నిద్ర నటిస్తున్నారు.

గోదావరీ తీరాన సీరియల్ విరహగీతాలాపనతో సహా బాధ పడిపడి, మిగతాది భోంచేశాక అని స్థిమితపడి, ఆ వేళకే ఇల్లు చేరిన రోమియోలు పొంగి పొరలే వేదననీ, అమ్మ పెట్టే చివాట్లనీ ఎదురుగుండా కంచంలో ఉన్న పొడి మెతుకుల్ని కలిపి దిగమింగుతున్నారు.

**- 1 -**

"పది" అంది వకీలు సుబ్బారావుగారు గడియారం.

'సరిగ్గా ఈ పాటికి సీత హైదరాబాద్‌లో పడుకోబోతూ వుంటుంది' అనుకున్నాడు సీత దైనందనీయం కంఠతాపట్టిన గురునాథరావు.

"ఇందాక కాదు. ఇప్పుడే పది అయింది" అంది గురునాథరావు పడుకున్న గదిలో గడియారం, చేతనైనంత గంభీరంగా.

'హుఁ' అనుకున్నాడు గురునాథరావు గట్టిగా.

పక్కవాటాలో ప్లీడరు సుబ్బారావుగారికీ, ఇక్కడ గురునాథం తండ్రి రామనాథం గారికీ అభిప్రాయ భేదాలున్నాయి. కాబట్టి స్వామిభక్తిగల వారి వారి గడియా

ముళ్లపూడి వెంకటరమణ

# ఏకలవ్యుడు

రాలూ, రోజూ రాత్రి పది గంటల వేళ లాంఛనానికి విభిన్నాభిప్రాయాలు ప్రకటిస్తాయి.

ఇలా విభిన్నాభిప్రాయాలుగలవారు ఇరుగూ పొరుగులుగా ఉంటూ శాంతియుతంగా సహజీవనం చేయవచ్చునని, ఆ మాట కొస్తే చేసితీరాలని నమ్మినవాడు గురునాథరావు. అందులోనూ, ప్రక్క వాటా వకీలుగారి కూతురు ఇవతలి వాటాలో పెళ్లికాని పిల్లాడి హృదయాన్ని అపహరించి అట్టేపెట్టుకున్నప్పుడు మార్గాంతరం లేదు.

అయితే, ఈ సహజీవనం ఏర్పాటు మీద గురునాథరావుకి ఎంత గురి ఉన్నా ఆ క్షణాన, ఇరుగుపొరుగు గడియారాలు రెండూ చెరో అభిప్రాయం ప్రకటించడంతో కొంత ఒళ్లు మండిపోయింది.

ఏ క్షణాన సీత హైదరాబాద్‌లో పడుకొని ఉంటుందీ అన్న విషయం సందిగ్ధంగా ఉండిపోయింది. ఇంకో క్షణానికి, అది అతని పాలిట జీవన్మమరణ సమస్య అయిపోయింది.

కాలేజీలో ఓ ప్రేయసి, గుడి ప్రక్క మేడ మీద ఓ జూలియట్, గోదావరొడ్డుకి షికారుకెళ్ళే దారిలో ఓ సుందరి – ఇలా ప్రేయసీమణుల జాబితా వేసుకుని ఎవరేనా ఊరు వెళితే తాత్కాలికంగా ఆ ఖాళీ భర్తీ చేయడానికి విడిగా 'స్టాండ్‌బై'(ప్రత్యామ్నాయ ప్రేయసీమణులు)ల జాబితా హమేషా సిద్ధంగా ఉంచుకుని, ప్రొబేషనరీ జూలియట్‌ల లిస్టు వేరే తయారుచేసుకున్న వాళ్లకి ఈ 'ఏకలవ్యు'డి కష్టాలు బోధపడవు.

అవకాశవాది అభిప్రాయాలలా, క్షణానికో ప్రేయసిని మార్చుకునే వీళ్లకి ఈ సమస్య బొత్తిగా అమావాస్యలా రూపరేఖారహితంగానూ, పిరికివాడి అభిప్రాయంలా అయోమయంగానూ, ఎన్నికల వాగ్దానంలా అసంగతంగానూ కనబడుతుంది.

హైదరాబాద్‌లో ఒక సీత ఎన్ని గంటలకి నిద్రపోతే ఏమొచ్చె అని హేళన చేసి తేలిగ్గా కొట్టిపారేస్తారు వాళ్లు.

కాని గురునాథరావు నికార్సయిన 'ఏకలవ్యుడు'.

సీతని చూశాడు, ప్రేమించాడు. ఇంకెవరినీ చూడలేదు. చూసినా ప్రేమించలేదు.

'సీతే నా జీవితం' అనుకున్నాడు.

*'సీతే నా జీవిత గీతి'* అని తరువాత ఓ ప్రేమ గీతం వ్రాశాడు.

బాగుండలేదంది సీత.

సరేనని చింపేశాడు గురునాథం.

ఆ తరువాత ఎన్నాళ్లయినా అతడు సీతనే ప్రేమించ సాగాడు (పాటలు వ్రాయకుండా). కాలేజీలో చాలామంది అతన్ని లోకువకట్టి, 'ఏకలవ్యుడు' *(ఒకే ప్రేయసి గలవాడు)* అని పేరు పెట్టారు.

అయినా గురునాథరావు ఈ వ్రతం ఉల్లంఘనకి వడికట్ట లేదు. అందులో కొన్నాళ్లాయి, సీత, పక్కవాటా అమ్మాయి అయింది.

సీత కాఫీ తాగడం ఆలస్యం అయితే, ఆ సంగతి తెలియకపోయినా, ఇవతలి వాటాలో గురునాథరావుకి రకీమని తలనొప్పి వచ్చేది. అతనికి తలనొప్పి వచ్చిన తక్షణం సీత కాఫీ తాగేసేది, తెలియకుండానే.

అందువల్ల, సీత హైదరాబాద్‌లో ఆ రాత్రి ఏ పది గంటలకి పడుకుని వుంటుందన్న విషయం తెగని సమస్య అయిపోయింది. ఇండియన్ స్టాండర్డ్ టైమ్ తెలిస్తే బాగుండుననిపించింది.

అందువల్ల ఆ రాత్రి పదిన్నర ప్రాంతాల్లో ఎవరో హఠాత్తుగా దబదబ తలుపు కొట్టడంతో 'ఇంటియన్ స్టాండర్డ్ టైం ఎంతో నాకు తెలియజెప్పడానికి సీత పంపిన దూత కాబోలు' అన్న అభిప్రాయంతో గురునాథరావు చెంగున గంతు వేసి పరుగెత్తి తలుపు తీసి, "ఎంత?" అన్నాడు అర్జెంటుగా.

తలుపవతల నిలబడిన నల్లటి, సన్నపాటి చిన్న సైజు శాల్తీ బోల్డు సిగ్గుపడిపోయి, తలక్రిందులైపోయి, సంతోషం, ఆశ్చర్యం నటించి, "మూడున్నర చాలు ఇప్పటికి" అంది టూకీగా.

మూడున్నరేమిటని గురునాథరావు త్రుళ్లిపడి కళ్ళు విప్పార్చి చూశాడు – 'టీ, సిగరెట్లూ కూడా లేకుండా, లేవన్న సంగతి తెలియకుండా ఇలా రాత్రి మూడున్నరదాకా సీత గురించి బెంగెట్టుకుంటున్నాను కాబోలు' అనుకుంటూ.

ఐతే ఉత్తర క్షణంలో ఎదుట కనబడ్డ శాల్తీకీ, సీత పంపతగు దేవదూతకీ పోలికలేం కనబడలేదు గురునాథా

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# నవనశర్మ

చెప్పిన

# ఆఫ్రికన్ కథలు

ఉగాది సంచిక నుంచీ...


## చందాదారులు కండి!

## కొంత సొమ్ము ఆదా చెయ్యండి!

**విడి ప్రతి వెల : రు. 30/- :: US $ 7**

**స్వదేశీ చందా వివరాలు :**

24 సంచికలకు :: రు. 700 మాత్రమే!
(రు. 20 ఆదా!)

36 సంచికలకు :: రు. 1050 మాత్రమే!
(రు. 30 ఆదా!)

48 సంచికలకు :: రు. 1400 మాత్రమే!
(రు. 40 ఆదా!)

60 సంచికలకు :: రు. 1750 మాత్రమే!
(రు. 50 ఆదా!)

100 సంచికలకు :: రు. 2800 మాత్రమే!
(రు. 200 ఆదా!)

జీవిత చందా : రు. 7000 మాత్రమే!

**విదేశీ చందా వివరాలు :**

**సర్ఫేస్ మెయిల్ ద్వారా**

12 సంచికలకు - US $ 66 (US $ 18 ఆదా!)

60 సంచికలకు - US $ 330 (US $ 90 ఆదా!)

జీవిత చందా - US $ 400

**ఎయిర్ మెయిల్ ద్వారా**

12 సంచికలకు - US $ 105 (US $ 18 ఆదా!)

60 సంచికలకు - US $ 368 (US $ 90 ఆదా!)

జీవిత చందా - US $ 450

గమనిక : విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

## చందా కూపను

(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)

పేరు :........................................................................................

పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా :

..............................................................................

........................................................................................

........................................................................................

........................................................................................

Sub. Code No.

Amount ` ..................................................................

D.D/Cheque/M.O. No : ........................ Date.................

To be drawn in favour of "**M/s. RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add ` **50/-** (for amounts upto ` 1000/-) and ` **.65/-** (for amounts above ` 1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

255

1-9-286/2/P,
రాంనగర్ గుండు దగ్గర; విద్యానగర్,
హైదరాబాద్ - 500 044
ఫోన్ : 040 - 27071500

Your e-mail ID : ..........................................................................



Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | **'రచన' కార్టూన్లు** | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 2. | **కాశీభట్ల వేణుగోపాల్ కథలు** | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 3. | **కథామహల్ - 2002** | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 4. | **కలకాలం నిలిచేది** | తటవర్తి రామచంద్రరావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 5. | **దిగంతం** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 6. | **మంచుపూవు** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 7. | **చిరునవ్వు వెల ఎంత?** *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 8. | **హంసగీతం** *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 9. | **ఈతరం స్త్రీ** *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 10. | **కథావాహిని - 2003** | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 11. | **తపన** *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 12. | **శ్రీరాముని దయచేతను..** *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 13. | **కథావాహిని - 2004** | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 14. | **కథావాహిని - 2005** | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 15. | **'రచన' అనువాద కథలు** | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 16. | **'రచన' అనువాద నవలలు** | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 17. | **సాలెగూడు** www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 18. | **కథాప్రహేళిక కథలు** | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 19. | **ఔనా...!** *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 20. | **చంద్ర కార్టూన్లు** | చంద్ర | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 21. | **విలువల వెల ఎంత?** | ఎలక్ట్రాన్ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 22. | **ఐసిసియు** *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 23. | **వీరవిక్రమార్కము (అను) బొమ్మలు చెప్పిన కథలు** | పాలెపు బుచ్చిరాజు | . . . | రు. 80-00 | రు.70-00 |
| 24. | **కథావాహిని - 2007** | 26 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 25. | **కథావాహిని - 2008** | 24 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 26. | **అందేవ్ కథలు** | అందే గోపాలకృష్ణమూర్తి | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 27. | **కథావాహిని - 2009** | 36 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 28. | **మా కుటుంబం** *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 29. | **కోతి రాతలు** *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 30. | **కథావాహిని - 2010** | 28 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 31. | **అగ్నిమాల** *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | | రు. 60-00 | రు. 50-00 |
| 32. | **మృత్యులోయ** *(పిల్లల రంగుల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | | రు. 150-00 | రు. 130-00 |
| 33. | **ది ఎపిడమిక్ - హెచ్‌వైడి వైరస్** *(నవల)* | డా. చిత్తర్వు మధు | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 34. | **తెలుగు కవుల అపరాధాలు** | ఇంద్రగంటి శ్రీకాంతశర్మ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 35. | **ఒకే ఒక్క మిథునం** *(1/4 డెమిసైజు)(10 కాపీలు)* | శ్రీరమణ | . . . | రు. 600-00 | రు. 500-00 |
| 36. | **కపాల దుర్గం** *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 37. | **కథావాహిని - 2012** | 22 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 38. | **కుజుడి కోసం** *(నాలుగో సహస్రాబ్ది నవల)* | డా. చిత్తర్వు మధు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 39. | **అగ్రహారం కథలు** | వేదుల సుభద్ర | . . . | రు. 200-00 | రు. 180-00 |
| 40. | **మన ప్రాచీన చరిత్ర - ఒక కొత్త చూపు** | కవన శర్మ | . . . | రు. 70-00 | రు. 60-00 |
| 41. | **హంతకత్రయం** *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 42. | **రామకాండం** *(1/4 డెమి సైజు)* | కవన శర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 43. | **అజ్ఞాత శత్రువు** *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 44. | **తోడు** *(మూడు నవలలు)* | అక్కినపల్లి సుబ్బారావు | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 45. | **కథావాహిని - 2013** | 23 మంది రచయితలు | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 46. | **శత్రుదేవోభవ** | వసుంధర | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 47. | **బీనాదేవీయం** | బీనాదేవి | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 47. | **డిటెక్టివ్ వెంకన్న కథలు** | వసుంధర | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 47. | **డిటెక్టివ్ వెంకన్న పరిశోధనలు** | వసుంధం | . . . | రు. 200-00 | రు. 180-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. TALPA SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్ముకు తోడు రిజిస్టర్డు పోస్టు ఖర్చు నిమిత్తం రూ.17/- అదనంగా జతచేసి ఎమ్.ఓ/మల్టిసిటీ చెక్/ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి కోరిన పుస్తకాలను రిజిష్టర్డు పోస్టులో పంపగలము. **V.P.P.** పద్ధతి లేదు.

DD to be drawn in favour of '**VAHINI BOOKS**' payable at 'HYDERABAD'

వాహిని బుక్స్